మంగళవారం 21-4-2026 పేజీలు : 5




మెదక్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీ) కూలీలకు రెండున్నర నెలలుగా కూలి డబ్బుల చెల్లింపులు నిలిచిపోయాయి. ఎండాకాలంలో పనులులేక ఇతర ప్రాంతాలకు వలసలను నివారించడానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎంజీఎన్ఆర్ఈజీ చేపట్టిన లక్ష్యం నెరవేరడంలేదు. గతంలో కనీసం 15 రోజులకు ఒకసారి ఖాతాలో జమయ్యే కూలి డబ్బులు జమకాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఎన్ఆర్ఈజీఏ కూలీలకు ఫిబ్రవరి 6వ వరకు డబ్బులు చెల్లించారు. కానీ ఆ తర్వాత ఇప్పటివరకు వారి డబ్బుల జాడలేదు. వేసవి కాలంలో అసలే వ్యవసాయ పనులు లేని తరుణంలో ఉపాధి కూలీల జీవనానికి ఈ పథకం అండగా నిలిచేది. నిరుపేదలు ఎండలో చెమటోడ్చి చేసిన కూలీకి డబ్బులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు చేసి, పూటగడుపుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనుల పరిశీలనకు వెళ్లిన అధికారులను తమ కూలి డబ్బులు ఎప్పుడు చెల్లిస్తారని అడిగితే అధికారుల వద్ద కూడా స్పష్టమైన సమాచారం లేకుండా పోయింది.

# ఉపాధి కూలి ఏదీ?





## వైద్యులు, వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

3 లో..

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

సంగారెడ్డి, ఏప్రిల్ 20:-జిల్లాలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి వైద్యులు, వైద్య సిబ్బంది క్రమశిక్షణ, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు.

## సంగారెడ్డి సన్ రైజ్ హాస్పిటల్లో క్యాత్ ల్యాబ్ విభాగాన్ని ప్రారంభించిన

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

మిగతా 3లో...

ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వైద్య రంగం మరో ముందడుగు వేసింది. జిల్లాను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని సన్ రైజ్ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాత్ ల్యాబ్ (గుండెసంబంధ చికిత్స) విభాగాన్ని ప్రారంభించారు...సంగారెడ్డి జిల్లా ప్రజలకు మరింత చేరువలోకి మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని సన్ రైజ్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కొత్త క్యాత్ ల్యాబ్ విభాగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..



# అమ్మవారికి 108 కలశాలతో మహా వైభవంగా పూజలు

## కుంకుమార్చనతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణం



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 20:**
మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న జాతర ఉత్సవాలు భక్తి వైభవంతో కొనసాగుతున్నాయి.సోమవారం ఉదయం అమ్మవారికి 108 కలశాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు ఘనంగా చేపట్టారు. అనంతరం నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు చేసి సేవలు అందించారు.రేపు ఉదయం శ్రీ రేణుకా మాత -- జమదగ్ని కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం కార్యక్రమం నిర్వహించడంతో పాటు భక్తులకు తీర్థప్రసాదం, మహా అన్నప్రసాదం అందించనున్నట్లు వెల్లడించారు.సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని గౌడ కులస్తులు ప్రతి ఇంటి నుండి అమ్మవారికి బోనం సమర్పించనున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చే జోగిని బంగారు బోనం, ఒగ్గు డప్పులు, బ్యాండ్ డప్పుల నడుమ భారీ ఊరేగింపు ఉంటుందని ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు తెలిపారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 20:**
నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గైని దేవయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హులైన కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోస్కె సురేష్, ఉప సర్పంచ్ సాయిలు, ఖేడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తహేర్ అలీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సదాశివపేటలో భక్తిశ్రద్ధలతో బసవ జయంతి వేడుకలు

## బసవ జయంతి వేడుకల్లో పాల్గొన్న మీూూ చింత ప్రభాకర్




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
సదాశివపేట పట్టణంలో 893 వ బసవ జయంతి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గురు బసవేశ్వరుడు సమాజానికి అందించిన సమానత్వం, సత్యం, నీతి విలువలు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని మీూూ పేర్కొన్నారు. అనంతరం చౌకిమఠంలోని బసవేశ్వర భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. సమాజంలో శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. తరువాత రాజు వినోద్ ఆధ్వర్యంలో ఎడ్ల బజార్‌లోని బసవ భవన్‌లో జరిగిన పూజా కార్యక్రమానికి హాజరై, భక్తి వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడు చూపిన సద్గుణాలు, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు చీల మల్లన్న, సత్యనారాయణ, కోశాధికారి వీరేశం, ఉపాధ్యక్షులు బసవరాజు, సలహాదారులు రాంశెట్టి, ఇతర సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**కల్హేర్. 20.ఏప్రిల్. ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలంలోని. కల్హేర్.ఫతేపూర్లో. మార్థి విశ్వగురు మహాత్మా బసవేశ్వర జయంతిని గ్రామస్థులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బసవన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమానత్వం, సోదరభావం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త బసవేశ్వరుడని కొనియాడారు. ఆయన బోధించిన 'కాయకమే కైలాసం' అనే సూత్రం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజం సభ్యులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ ఆవరణంలో బసవేశ్వర జయంతి సందర్భంగా జెండాను ఎగురవేసి లింగాయత్ సమాజ సేవ స్వామి మరియు ఎం వీర్షెటీ. మాజీ కో-ఆపరేటివ్ అధ్యక్షులు. టీ. రవి.. తడుగూరి సంగప్ప ఎంపీటీసీ. వైశ్య సంఘం సభ్యుడు దాచా రమేష్ .కాంగ్రెస్ సీనియర్ నాయకులు గైన దేవిదాస్ వార్డ్ సభ్యులు పిట్ల శంకర్. ఆనంద్.. షెట్టి శ్రీనివాస్. సంగప్ప. వీర్షటీ.. తదితర సీనియర్ నాయకులు సమాజ సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# రాయికోడ్ మార్కెట్ యార్డులో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రాయికోడ్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** మండలం లోని మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) పంట కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని మార్క్ఫెడ్ సహకారంతో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సంఘం లిమిటెడ్, చెల్మెడ కలాన్ వారు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం సన్‌ఫ్లవర్ పంటకు క్వింటాల్‌కు రూ. 7,721 మద్దతు ధరను నిర్ణయించిందని తెలిపారు. అలాగే తేమ శాతం 9% మించకుండా ఉండాలని సూచించారు.రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను విక్రయించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే అమ్మకం జరిపి లాభాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కాచూరి రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ సతీష్ కుల్కర్ణి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పటేల్, మాజీ జడ్పిటిసి మల్లికార్జున్ పటేల్, మాజీ ఎంపీపీ బస్వరాజ్ పటేల్, మాజీ సర్పంచ్ కేదారనాథ్ పటేల్, సుభాష్ పటేల్, మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, సతీష్ ప్రభాకర్, సంగమేశ్వర్ బాబు, వ్యవసాయ అధికారి, మండలంలోని ఏఈఓలు, పిఎసిఎస్ సెక్రటరీ శివ రెడ్డి, నాయకులు వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన శిక్షణ కేంద్రాలను సందర్శించిన డిపిఓ

**అల్లాదుర్గం ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్యూమరేటర్, సూపర్వైజర్లకు జనగణన శిక్షణ తరగతులను డిపిఓ యాదయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణలో ప్రతి అంశాన్ని అవగాహన కల్పించుకోవాలని సూపర్వైజర్లకు సూచించారు. ప్రశ్నలు సమాధానా రూపంలో జనగణకు సంబంధించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సురేష్ బాబు,తాసిల్దార్ మల్లయ్య, తదితరులున్నారు.



# గ్రామపంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతులు ప్రారంభించిన

## ఎంపీడీవో. హరి నందన్ రావు



**కల్హే ర్. 20.ఏప్రిల్. ప్రజా జ్యోతి:**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హేర్ లోని రైతు వేదిక సమావేశ కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణా తరగతులను ఎంపీడీఓ హరినందన్ రావు ప్రారంభించారు.. ఎంపీడీవో మాట్లాడుతూ మన భారతదేశ ప్రతి ఒక్కరికి ఎన్నికల ద్వారా ఎన్ని కొన్ని హక్కులు ప్రసాదించింది అలాగే ఎన్నుకున్న అభ్యర్థులు తమ గ్రామానికి అభివృద్ధి పథంలో నడిపించడానికి అనువైన మార్గాలను అన్వేషించి గ్రామ అభివృద్ధితో ఈ తోడ్పడాలని తెలిపారు దానికి కావాల్సిన అర్హతలు నియమాలు పాటించవలసిన చట్టాలు ఎవరికి ఎలాంటి సాయం చేయాలి ఏ అధికారిని కలవాలి ఎలాంటి సమస్యపై ఇలా స్పందించాలి అనే అంశాలపై పూర్తి అవగాహన కలిగించడమే ఈ శిక్షణ తరగతులను ఆయన తెలిపారు .. పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో వార్డు సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ నిధుల వినియోగం, పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల అమలులో వార్డు సభ్యుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఎంపీవో కృష్ణ. ఉప సర్పంచులు. డిజిటల్ కి యొక్క ఆవశ్యకత వాటి యొక్క ప్రాముఖ్యత వాటిని ఎలా ఉపయోగించాలి దుర్వినియోగం కాకుండా వాటి వినియోగంపై అవగాహన కలిగించారు కృష్ణ. మరియు వార్డ్ మెంబర్ల శిక్షణ తరగతులు నిర్వహించే శిక్షణ అధికారి పాల్గొన్నారు.

# బసవేశ్వరుని ఆశయ సాధనకు కృషి చేయాలి

**అల్లాదుర్గం ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):**
అల్లాదుర్గం.. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బసవ జయంతి సందర్భంగా సోమవారం ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల తదితరుల ఆధ్వర్యంలో బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బసవ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ బసవేశ్వరుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.. కుల మతాలకు అతీతంగా సమాజాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కులమత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయవాది అని పేర్కొన్నారు. మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా మహనీయుడు ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తి అని బసవన్న సందేశం నేటికీ కాలానుగుణంగా ఔచిత్యాన్ని చాటి చెప్తుందని కొనియాడారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బసవేశ్వరుని జయంతి వేడుకలు యూత్ నాయకులు వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు బత్తుల సురేష్, బాగిలి సంగమేశ్వర్, జంగం శ్రీకాంత్, బసప్ప, కుశీబారి వీరేశం, బిచుక బసవరాజ్, మురళి,బాగిలి రమేష్, నాగిశెట్టి,ముచ్చుల సింధు తదితరులున్నారు.



# సంగారెడ్డి సన్ రైజ్ హాస్పిటల్లో క్యాత్ ల్యాబ్ విభాగాన్ని ప్రారంభించిన

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్:**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వైద్య రంగం మరో ముందడుగు వేసింది. జిల్లాను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని సన్ రైజ్ హాస్పిటల్ లో అత్యాధునిక క్యాత్ ల్యాబ్ (గుండెసంబంధ చికిత్స) విభాగాన్ని ప్రారంభించారు...సంగారెడ్డి జిల్లా ప్రజలకు మరింత చేరువలోకి మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని సన్ రైజ్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన కొత్త క్యాత్ ల్యాబ్ విభాగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను కలియతిరిగిన మంత్రి, అక్కడ అందుతున్న వైద్య సేవలను, యంత్ర పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా వేగంగా మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మరిన్ని మెరుగైన



సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ రంగంలో కూడా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, హాస్పిటల్ మేనేజింగ్ స్వామి గౌడ్ మరియు సంతోష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పెద్దపల్ల వినయ్ గౌడ్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యులు, వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
సంగారెడ్డి, ఏప్రిల్ 20:--జిల్లాలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి వైద్యులు, వైద్య సిబ్బంది క్రమశిక్షణ, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. ఆసుపత్రుల నిర్వహణపై పూర్తి స్థాయి పర్యవేక్షణ కొనసాగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్‌కు ఆదేశించారు. ప్రతి విభాగంలో సేవల నాణ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలపై నిరంతరంగా పరిశీలన జరగాలని పేర్కొన్నారు. జిల్లాలో గుర్తించిన క్యాన్సర్ రోగుల వివరాలు సమగ్రంగా అందుబాటులో ఉంచాలని, ప్రస్తుతం చికిత్స పొందుతున్న ప్రతి పేషెంట్‌తో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరపాలని సూచించారు. క్యాన్సర్ డే కేర్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలపై వారికి పూర్తి అవగాహన కల్పించి, అందరూ చికిత్స పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్ఎస్ఎం విద్యార్థులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. జెరియాట్రిక్ వార్డును ఆకర్షణీయమైన థీమ్‌తో పెయింటింగ్ చేయాలని, పాత బెడ్స్‌ను మార్చి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అవుట్‌పేషెంట్ సేవలను (లైనులు) సమర్థవంతంగా స్ట్రీమ్‌లైన్



చేయాలని, రోగుల కోసం క్యూ లైన్లు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు ఇబ్బందులు పడకుండా సులభంగా సేవలు పొందేలా వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుపై కూడా కలెక్టర్ పలు సూచనలు చేస్తూ, ప్రతి రోగికి సంబంధించిన పూర్తి వైద్య వివరాలు సమగ్రంగా నమోదు కావాలని, ఇది భవిష్యత్తులో మెరుగైన చికిత్స అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వసంత్ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శశాంక, డాక్టర్ కవిత, వివిధ విభాగాల డాక్టర్లు, టీజీ ఆన్‌లైన్ బృందం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 20:**
నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ జన్మదిన వేడుకలను పట్టణంలోని కార్తికేయ రెస్టారెంట్‌లో స్థానికులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన ప్రముఖులు, వార్డు సభ్యులు, యువకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వైస్ చైర్మన్ దారం శంకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..దారం శంకర్ పట్టణ అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయనకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. వైస్ చైర్మన్ కూడా అందరికీ కృతజ్ఞతలు తెలిపి, భవిష్యత్తులోనూ ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అకాల వర్షాల వల్ల వరి, జొన్న పంటలు తడిసిన సమస్య తీవ్రంగా ఉంది

**-తడిసిన పంటలు వెంటనే కనుగోలు చేయాలి -మొలకెత్తిన పంటలకు తక్షణ పరిహారం అందించాలి రైతులకు**

**- రైతుల ఫసల్ బీమా వెంటనే అమలు చేయాలి**



**కల్వ్ ర్. 20.ఏప్రిల్. ప్రజా జ్యోతి :**
సంగారెడ్డి జల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న కాల వర్షాలకు వడగళ్లకు భారీ నష్టాలతో రైతులు నష్టపోతున్నారు వారి యొక్క అన్న సార్ నన్ను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం చేయడానికి ముందుంది కావాల్సిన అవసరాలు మెన్ పవర్స్ పై శక్తి వంతమైన ప్రయత్నాలు చేస్తుంది.2026 మార్చి చివరలో నిజామాబాద్, సిద్దిపేట్, నిర్మల్, వరంగల్ వంటి జిల్లాల్లో ఈదురుగాలులు, వర్షాలతో పంటలు తడిసి, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం కొట్టుకుపోయింది. రైతులు ప్రభుత్వం వెంటనే తడి పంటలు కొనాలని, తగిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం గతంలో తడి వరి కొనుగోలు చేసిన మాదిరిగా (2022లో ఆనాటి సీ.ఎం. కేసి రావు సూచనలు, 2024లో స్పెషల్ ఆఫీసర్ ఆదేశాలు), మీ్రా ప్రకారం కొనుగోలు వేగవంతం చేస్తోంది. అయితే, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం తడి (17% కంటే ఎక్కువ) పంటలు తిరస్కరించడం, ఆలస్యాలు సమస్యలు కొనసాగుతున్నాయి. పరిహారం : గత సంవత్సరాల్లో ఎకరానికి రూ.10,000 పరిహారం (2025 మేలో రూ.51 కోట్లు విడుదల) ఇచ్చారు. రైతులు వ-ఎతీశీజూ ద్వారా నమోదు చేసి, వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలి. ప్రభుత్వం సర్వేలు, పరిహారాలు ప్రకటించే అవకాశం ఉంది. రైతులు స్థానిక మండల వ్యవసాయ అధికారి లేదా కలెక్టరేట్‌కు సంప్రదించాలి. మీ్రా కొనుగోలు కేంద్రాల వివరాలు సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో లభిస్తాయి. జొన్న) కొనుగోలు ప్రక్రియ (మాస్ప )ప్రకారం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా జరుగుతుంది, కానీ తేమ మట్టం (సాధారణంగా 17% కంటే తక్కువ) తనిఖీ చేసి మాత్రమే. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం తిరస్కరించబడినా, ప్రభుత్వం గతంలో (2025 మేలో) తడి ధాన్యాన్ని ప్రత్యేకంగా కొనుగోలు చేసి, బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపుతూ రైతులకు భరోసా ఇచ్చింది. కొనుగోలు ప్రక్రియ (పద్ధతి): నమోదు : వ-ఎతీశీజూ పోర్టల్ ద్వారా లేదా రైతు సేవా కేంద్రం (రైతు భరోసా కేంద్రంలో )లో పంట వివరాలు నమోదు చేయాలి.పంట తీసుకురావడం: ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ (ప్రాజ) లేదా మార్కెట్ యార్డుకు తీసుకురావాలి. రైతు పాస్‌బుక్, ఆధార్ తీసుకెళ్లాలి. తనిఖీ :తేమ మట్టం (మొయిసచర్ కంటెంట్ ) లేజర్ మీటర్‌తో పరీక్ష. తడి అయితే తిరస్కరణ లేదా డ్రైయింగ్ సలహా. గ్రేడ్ (ఫీల్డర్ గ్రేడ్), బరువు తనిఖీ.తడి/రంగు మారిన ధాన్యం పీపీ సెంటర్లు ద్వారా ఎశీఅశ్రీవఃస తీఅఎవకి పంపి కొనుగోలు (ప్రత్యేక ఏర్పాట్లు). చెల్లింపు : మీ్రా ధర (వరి: రూ.2,183/క్వింటల్ వంటివి) ఐడీ ద్వారా రైతు ఖాతాకు 48 గంటల్లోగా. ప్రస్తుత (2026 రబీ సీజన్) మీ్రా ధరలు (క్వింటల్‌కు):వరి (సాధారణ గ్రేడ్): 2,183 - 2,300 (గ్రా గ్రేడ్: 2,060-2,183, దీ గ్రేడ్: ?2,040). తడి/తేమ ఎక్కువ అయితే కోత పడుతుంది, కానీ ప్రభుత్వ ఆదేశాలతో పూర్తి ధర.జొన్న (మొక్క జొన్న): 2,400 (మార్కెట్‌లో దళారులు 1,600-1,700కు కొంటున్నారు, ప్రభుత్వం మీ్రా చెల్లించాలి). గమనిక: ప్రైవేట్ మార్కెట్‌లో తడి పంటలు ?300-600 తక్కువ (1,600-1,800)కు అమ్ముతున్నారు. ప్రభుత్వ ప్రాజల్లో తనిఖీ తర్వాత ఐడీ చెల్లింపు 48 గంటల్లో. తగిన ధర రాకపోతే మండల వ్యవసాయ అధికారి లేదా హెల్ప్‌లైన్ 1967కు ఫిర్యాదు చేయండి. తెలంగాణలో అకాల వర్షాలు/తడిసిన పంటలకు ప్రభుత్వ సహాయాలు: నష్టపరిహారం: పంటలు 100% నష్టపోతే లేదా తడిసినప్పుడు ఎకరానికి10,000 డబట్ ద్వారా (గతం: 2025 మేలో ?51 కోట్లు, 2023-25లో వర్షాలకు విడుదల). వ్యవసాయ శాఖ సర్వే తర్వాత 15-30 రోజుల్లో ఖాతాల్లో జమ. తడి పంట కొనుగోలు: తేమ ∩17% అయినా బాయిల్డ్ రైస్ /పారబోయిల్డ్ మిల్లులకు పంపి పూర్తి మీ్రా ధర చెల్లింపు (వరి: 2,183/క్వింటల్, జొన్న: 2,400). పీపీసీ ల్లో తనిఖీ తర్వాత 48 గంటల్లో ఐడీ. పంట బీమా (పీఎంఫబయ్ ): అకాల వర్షాలు/ఈదురుగాలులకు ప్రీమియం 2% (వరి) చెల్లించి బీమా. నష్టం 50%ం అయితే సర్వే ే తర్వాత పరిహారం (సాధారణంగా 20,000-50,000/ఎకరం). వ-ఎతీశీజూలో ఆన్‌లైన్ దరఖాస్తు. రైతు భరోసా పంట పెట్టుబడి సాయం: 2-5 ఎకరాలకు 6,000/ఎకరం (అత్యధికం 12,000), తడి పంటలకు అదనం కాకుండా. గత ఉదాహరణలు:2025 మే: హెయిల్‌స్టారమ్‌కు 51.53 కోట్లు విడుదల. 2025 అక్టోబర్: తుఫాను తడి ధాన్యానికి పారాబాయిల్డ్ మిల్లులకు పంపి కొనుగోలు. సలహా: మండల వ్యవసాయ అధికారి/తహసీల్దార్‌కు వ-ఎతీశీజూలో ఫిర్యాదు చేయండి. హెల్ప్‌లైన్: 1967 (సివిల్ సప్లైస్) లేదా 1800-425-1467 (వ్యవసాయం). పంటలు ప్లాస్టిక్ కవర్‌తో కాపాడండి.. తక్షణ సహాయం కొరకు సమీప వ్యవసాయ అధికారిని మండల అధికారులు కానీ సంప్రదించి సమస్యలను పరిష్కారానికి ఆస్కారం ఉంది.



# పూలే అంబేద్కర్ స్ఫూర్తితో స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడాలి

**విద్య ద్వారానే సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాం**

**విద్య తోనే సమాజంలో ఉన్న అసమతనాలు తొలుగుతాయి**

**తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్**

**కురవి,ఏప్రిల్,20(ప్రజాజ్యోతి) :** కొరవి,సీరోలు, ఉమ్మడిమండలం కొత్తూరు(సి) గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాదావత్ చిన్ని అధ్యక్షతన గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్ సారిద్యంలో పూలే అంబేద్కర్ ఆలోచన మీద అవగాహన చైతన్య సదస్సు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గుగులోత్‌కిషన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాం అని విద్య తోనే సమాజంలో ఉన్న అసమతనాలు తొలుగుతాయి అన్ని దేశంలోనే ం కోసం,మానవ హక్కుల కోసం,మహిళల హక్కుల కోసం, కులరాహిత సమాజం కోసం, మూఢనమ్మకాలు వ్యతిరేకంగా తన జీవితం మంత పోరాడిన వ్యక్తి పూలే అంబేద్కర్ స్ఫూర్తితో హక్కుల కోసం సమానత్వం కోసం పోరాటం చేయాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మలిశెట్టి వేణు, గ్రామ ఉపసర్పంచ్ పగడాల కృష్ణారెడ్డి,గ్రామ కార్యదర్శి చాంద్ పాషా, ఏఎన్ఎం జ్యోతి,పెరం శ్రీరాములు, లక్ష్మీనారాయణ, బాదావత్ లక్ష్మి,కొంపల్లి ఎల్లయ్య వీరన్న లు సభ అనంతరం నూతనంగా గ్రామ సర్పంచిగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు కిషన్ నాయక్ శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానం చేశారు.

# గోవుల సంరక్షణ అందరి బాధ్యత

**తొర్రూరు, ఏప్రిల్ 20 ( ప్రజా జ్యోతి ):**
గోవుల సంరక్షణ అందరి బాధ్యతగా మారాలని వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ తెలిపారు.



డివిజన్ కేంద్రంలోని వేణుగోపాలస్వామి గోశాలకు వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ ఆధ్వర్యంలో రూ.1 లక్ష విరాళంగా అందించారు. గోశాల అవసరాల నిమిత్తం ట్రాక్టర్ కొనుగోలుకై సదరు మొత్తాన్ని వినియోగించనున్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని గోశాలలో రూ.1 లక్ష విరాళాన్ని వెంకటరమణ గోశాల అధ్యక్షులు దారం కుమారస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రా అశోక్ రెడ్డి గారికి అందజేశారు. గోశాల నిర్వాహకులు దాత వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ.గోవుల సంరక్షణకు పాటుపడుతున్న స్థానిక గోశాలకు తోడ్పాటు అందించాలనే సంకల్పంతో ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.ప్రకృతిలోని చెట్టూ చేమా, రాయీ రప్ప, పక్షులు, జంతువులు, మనకు అన్నీ పూజనీయాలే కానీ అగ్రస్థానం మాత్రం గోవుదేనన్నారు. సర్వ దేవతా స్వరూపమే గోవు అని, 33 కోట్ల దేవతలకు నిలయం గోవు శరీరం అన్నది మన నమ్మకమన్నారు. ప్రతి ఒక్కరూ గోవులను పూజించి గోమాత ఆశీస్సులు పొందాలని కోరారు.ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని అనుసరించాలని, గోమాతను పూజించాలని కోరారు. గో సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ ప్రొద్దుటూరు గౌరీశంకర్ , వీడీజీ రామ ఉపేందర్, జెడ్ సీ 3 శ్రవణ్ కుమార్, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ ప్రధాన కార్యదర్శి నాళ్ళ కృష్ణమూర్తి, కోశాధికారి కొండ్లె చంద్రయ్య, గోశాల ప్రధాన కార్యదర్శి నాల్ల కృష్ణమూర్తి, కోశాధికారి ధార నాగ శివప్రసాద్, భాస్కర్ రెడ్డి, కల్లూరి నాగేంద్ర చారి, పి వెంకటేశ్వర్లు, పి రుద్రదేవ్, డి ప్రభావతి, టీ కరుణశ్రీ, ఎన్ అనసూయ పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ను సందర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

**త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలి**

**రైతులకు ఇబ్బందులు చర్యలు తీసుకోవాలి**

**ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**కేసముద్రం, ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్ సోమవారం నాడు ఏసిఎస్ ధన్నసరి ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న మొక్కజొన్న కొనుకోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు



మొక్కజొన్న ధాన్యాన్ని మార్కెట్ కి తీసుకొచ్చేటప్పుడు 14 శాతం లోపు తేమ ఉండేటట్లు చూసుకొని ఎటువంటి మట్టి పెల్లలు చెత్తాచెదారం లేకుండా రైతుల పంట క్షేత్రాలలోనే శుభ్రపరచుకొని , అధికారులు తెలిపిన తేది ప్రకారం వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2400 పొందాలని సూచించారు. ఈ మేరకు అధికారులతో మాట్లాడుతూ రైతులకు మార్కెట్ యార్డ్ లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు కాంటాలు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని, కాంటాలు అయిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించి త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో కావలసినటువంటి గన్ని బ్యాగులు మాయిచ్చర్ మిషన్లు, టార్పాలిన్ సీట్లు, ఏర్పాటు చేయాలని రైతులకు మంచినీటి వసతి కలిగించాలని,కావలసిన లారీలు త్వరితగతిన తెప్పించి మొక్కజొన్న కొనుగోలను పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ,మార్కెట్ కమిటీ కార్యదర్శి అమరలింగేశ్వర రావు ,సిఐసత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్ , మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్నసరి సీఈవో గోపాల మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి కె.రవివర్మ సెంటర్ ఇన్చార్జులు, మండల నాయకులు రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జగత్ విశ్వ గురు బసవేశ్వర జయంతి

**దేశ ప్రజలకు అందించిన సేవలు అజరామం**

**స్త్రీలకు విద్య మూలా ఆధారం వారి ఖచ్చితంగా విద్య రావాలని కోరిన మొదటి వ్యక్తి..**

**అంటరానితనం వ్యతిరేకించిన మొదటి వ్యక్తి.**

**ప్రాణుల పట్ల దయ అందరు సమానం**

**కల్వ్ ర్. 20.ఏప్రిల్. ప్రజా జ్యోతి.**
విశ్వగురు బసవేశ్వరుడు (అలాగే బసవన్న, బసవుడు అని కూడా పిలుస్తారు) 12వ శతాబ్దంలో (సుమారు 1134--1167 లేదా 1196 వరకు) జీవించిన గొప్ప సామాజిక సంస్కర్త, వీరశైవ లింగాయత్ మత స్థాపకుడు మరియు మానవతావాది. ఆయన జయంతి అక్షయ తృతీయ (వైశాఖ మాసం శుక్ల తృతీయ) రోజున ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు, ఇది ఆయన జన్మదినంగా భావిస్తారు. ఈ రోజు (ఏప్రిల్ 20, 2026కి సమీపంలో) లింగాయత్ సమాజం ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తుంది.?

జీవిత చరిత్ర (సంక్షిప్తంగా):

జన్మ: కర్ణాటకలోని బీజాపూర్ జిల్లా బాగేవాడిలో (ఆనంద సంవత్సరం, 1134) మాధవేశ్వరుడు, మహాదేవీల దంపతులకు జన్మించాడు. బాల్యంలోనే హిందూ రీతులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, కూడలసంగమ దేవాలయంలో శివుని ధ్యానం చేశాడు.

కెరీర్: కల్యాణ రాజు బిజ్జళాదేవ అలియా కింద చేరి, భాండాగార అధికారి, తర్వాత ప్రధాని అయ్యాడు. అక్కడ 'అనుభవ మండపం' స్థాపించి, ఆధ్యాత్మిక చర్చలకు వేదికగా మార్చాడు.

అంత్యకాలం: సామాజిక సంస్కరణల వల్ల ఘర్షణలు ఏర్పడి, కల్యాణానికి వెళ్లి కాలమరణించాడు (సంగమానికి 40 రోజుల తాపంలో).

ఆదర్శ మార్గాలు (అనుభవ మంటలు):

బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ, జాతి వివక్షలను సమూలంగా తిరస్కరించి, సమానత్వం, శ్రమ గౌరవంను ప్రబోధించాడు. ప్రధాన ఆదర్శాలు:

కాయకవే కైలాసం: చేసే పనే (శ్రమ) పరమ భక్తి; దేవుడు పనిలోనే ఉంటాడు.

ఇష్టలింగారాధన: వ్యక్తిగత లింగం (శివుని చిహ్నం) పూజ; ఆలయాలు, బలులు అవసరం లేవు.

దయ, సత్యం, శాకాహారం: అన్ని ప్రాణుల పట్ల దయ; మాంసాహారం, నరబలి, పశుబలి నిషేధం.

స్త్రీ సమానత్వం: బాల్యవివాహాలు, సతీసహగమనం, అస్పృశ్యత వ్యతిరేకం; దళితులకు ఆలయ ప్రవేశం.

సమసమాజం: అందరూ శివభక్తులు; అనుభవ మండపంలో సమానంగా చర్చలు.

ఆయన వచనాలు (వీరశైవ సాహిత్యం) ఈ ఆదర్శాలను జీవంగా చాటతాయి. ఈరోజు కూడా ఆయన సందేశం సామాజిక న్యాయం, మానవీయతకు బసవేశ్వరుడి ప్రసిద్ధ వచనాలు

బసవేశ్వరుడు (విశ్వగురు బసవన్న) కన్నడ భాషలో వేలాది వచనాలు (చిన్న గద్య-పద్య కలయికలు) రచించారు. ప్రస్తుతం 1,400కు పైగా లభ్యమైనవి. ఇవి సమానత్వం, శ్రమ గౌరవం, భక్తి, సత్యం, దయ మొదలైన ఆదర్శాలను సులభంగా బోధిస్తాయి.?

ఇక్కడ కొన్ని అత్యంత ప్రసిద్ధ తెలుగు అనువాదాలు (కన్నడ మూలాలు):

కాయకవే కైలాసం
"కాయకవే కైలాసా, కాయకవే కైలాసా
కాయకవే కర్మ ధర్మ, కూడలసంగా."
(చేసే పని (శ్రమ) తానే కైలాసం - పరమ భక్తి.)

ఉదా చిన్నమ్మ దులది గెలదె
"ఉదా చిన్నమ్మ దులది గెలదె మహారాజ్య
దవిలుక లోచించుదు లింగా.'
(చిన్న పని చేసినా గొప్ప రాజ్యం వస్తుంది; దయ చూపు.)

లింగపూజే గురుపూజె
"లింగపూజ? గురుపూజె, జంగమపూజె
ప్రతి శివభక్తుని పూజ."
(లింగం, గురు, జంగమ పూజలు - అందరి పూజ.)

ఎలుబయ్య ఎలుబయ్య ఎలుబయ్యాలె
"ఎలుబయ్య ఎలుబయ్య ఎలుబయ్యాలె
దయలీలా దయలీలా దయలీలా."
(అన్ని పనులు దయతో చేయాలి.)

నీడల్ దారం నానాళ్ళు
"నీడల్ దారం నానాళ్ళు, గుండెలో దారం
కూడలసంగదేవా, లింగ నమ్మ."
(హృదయంలో దారం పెట్టి భక్తి.)

సత్యమే దైవము
"సత్యమే దైవము, దయ మించిన దైవము లేదు."
(సత్యమే దేవుడు, దయకు పైన దేవుడు లేదు.) ?



ఈ వచనాలు 'అనుభవ మంటపం'లో చర్చల నుండి ఉద్భవించాయి. అవి 64 లక్షలలో రాసినట్లు ప్రతీతి, కానీ కొన్ని వేలు మాత్రమే లభ్యం. ఇవి ఈరోజు కూడా సామాజిక సంస్కరణలకు మార్గదర్శకాలు.?మాసంస్కరణలు (ర్థ?ఫార్మ్ ):

కుల వ్యవస్థ, వర్ణ భేదాలు, లింగ వివక్షకు వ్యతిరేకత: సమాజంలోని కుల వివక్షలను, బ్రాహ్మణాధిక్యతను సమూలంగా తిరస్కరించారు. అందరూ సమానులని ప్రచారం చేశారు. వర్ణాంతర వివాహాలు, మహాద భోజాలు (అందరూ కలిసి భోజనం) ద్వారా సామాజిక సమానత్వాన్ని అమలు చేశారు. అనుభవ మంటపం: రాజసభలాంటి స్థలాన్ని ప్రజల సమస్యలు చర్చించే వేదికగా మార్చారు. ఇక్కడ శ్రేష్ఠులు (శివశరణులు) కూడి సామాజిక సంస్కరణలు చర్చించేవారు.బసవ పురాణం అనేది పాల్కురికి సోమనాథుడు (13వ శతాబ్దం) రచించిన తెలుగు ద్విపద కావ్యం. ఇది ఏడు ఆశ్వాసాలు (అధ్యాయాలు) కలిగి ఉండి, బసవేశ్వరుడి జీవిత చరిత్రతో పాటు అనేక శివభక్తుల కథలను కలిగి ఉంది. ఇది వీరశైవ సాహిత్యంలో ప్రధాన గ్రంథం మరియు సామాజిక సంస్కరణలు, భక్తి మార్గాన్ని ప్రచారం చేస్తుంది.

**ప్రధాన కథలు (ఇందులోని కొన్ని ముఖ్యమైనవి):**

బసవ పురాణం బసవేశ్వరుని జననం,
గురు కుడలసంగమేశ్వరుని వద్ద దీక్ష, బిజ్జళరాజు మంత్రిగా పని, అనుభవ మంటపం స్థాపన వంటి ఆయన చరిత్రను చెబుతూ, ఇతర భక్తుల కథలు కలిపి చెబుతుంది. కొన్ని ముఖ్య కథలు:?

తిరుచిట్టంబలుని కథ: శివభక్తి పర్యాప్తి చూపే కథ.
రుద్ర పశుపతి కథ: శివుని భక్తి గురించి.
బెజ్జమహాదేవి కథ: బసవేశ్వరుని సోదరి, సామాజిక సంస్కరణల్లో పాలుపంచుకున్నది.
ఉడుమూరి కన్నప్ప కథ: కన్ను పెట్టిన భక్తి ప్రసిద్ధి (కల్యాణ కన్నప్ప).
మడివాలు మాచయ్య కథ: శ్రమ జీవి భక్తి.
సిరియాలుని కథ: అందమైన భక్తుని కథ.
ఏకాంత రామయ్య కథ: ఏకాంత భక్తి.
శివనాగుమయ్య కథ: శివనాగుడు భక్తి.
బోయల తగవు అల్లయ్య, మధువయ్యల కథ: కుల వ్యతిరేక భక్తులు.
ఇతర కథలు: కాలమ్మ గొల్ల (బురదలో పడుకుని బసవను పిలిచిన భక్తురాలు), బొమ్మయ్య వేట కథ, కిన్నెర బ్రహ్మాది భక్తులు మొదలైనవి.?

కొన్ని ఉదాహరణ కథల వివరణ:

కాలమ్మ గొల్ల కథ:
బిజ్జళ రాజు సభలో బసవేశ్వరుడు "భయపడకు, నేను నిన్ను పట్టుకున్నా" అని అరుస్తూ కొలువు తీరిన ఓయని కాపాడాడు. అది గ్రామంలో బురదలో పడబోయిన ముసలి గొల్ల కాలమ్మ భక్తి శక్తితో జరిగిన అద్భుతం.

బసవేశ్వరుని చరిత్ర కథ: బాగవాడిలో జన్మించి, కుడలసంగమేశ్వరుని శిష్యుడై, కల్యాణంలో మంత్రిగా సామాజిక సమానత్వం ప్రచారం చేసి, అనుభవ మంటపం స్థాపించి, శివగోసాయితో కలిసి సంగమేశ్వరానికి చేరిన కథ.?

ఈ పురాణం శివభక్తి, కుల సమానత్వం, కాయక కైలాసం సందేశాలను ద్విపద ఛందస్సులో పాడుకునేలా చెబుతుంది. పూర్తి గ్రంథం లభిస్తాయి.?బసవేశ్వరుడి (లేదా బసవణ్ణ) వీరశైవ సంస్కరణలు ప్రధానంగా హిందూ శైవ సంప్రదాయంలోని అంధవిశ్వాసాలు, కుల వ్యవస్థ, జాతి వివక్షలపై దాడి చేసి, శివభక్తి, సామాజిక సమానత్వం, కాయక కైలాసం (శ్రమే పూజ) వంటి సిద్ధాంతాలను ప్రచారం చేశాయి. ఇతర మతాలపై నేరుగా ప్రభావం చూపలేదు, కానీ బౌద్ధం, జైన మతాల సామాజిక సంస్కరణల స్ఫూర్తిని పొంది, వాటి సమానత్వ సందేశాలను శైవ భక్తితో ముడిపెట్టి మార్గాన్ని చూపారు.?

**ఇతర మతాలపై ప్రభావం:**

బౌద్ధ, జైన మతాలు: బసవేశ్వరుడు బ్రాహ్మణాధిక్యత , పశుబలులు, మూఢనమ్మకాలు (జ్యోతిషం, వాస్తు) తిరస్కరించారు. ఇది బౌద్ధుని (అహింస, సమానత్వం), జైన మతాల (కుల వ్యతిరేకత) స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. కొందరు చరిత్రకారులు వీరశైవాన్ని "బుద్ధ తర్వాత మొదటి సమానత్వ మతం"గా పేర్కొంటారు.వైష్ణవ, శాక్త సంప్రదాయాలు: బసవ వచనాలు శివుని నిరాకార భక్తిని ప్రచారం చేస్తూ, ఆగమాలు, వేదాల ఆధారాలను తక్కువ చేశారు. ఇది రామానుజుల విశిష్టాద్వైతం, శంకరాచార్యుల అద్వైతంతో కలిపి "శక్తి-విశిష్టాద్వైతం" అనే సంశ్లేషణ ఏర్పరిచారు. స్వతంత్ర లింగాయత మతం: బసవ సంస్కరణలు వీరశైవాన్ని హిందూ మతంలోంచి వేరుగా, స్వతంత్ర మతంగా (లింగాయతం) మార్చాయి. ఇది గ్రంథ ప్రామాణ్యతకు బదులు అనుభవ ప్రామాణ్యతపై ఆధారపడుతుంది. ఇస్లాం ప్రభావం (వివాదాస్పదం): కొన్ని సిద్ధాంతాలు (సత్యమే దైవం, దయా సేవ) సూఫీ భక్తితో సమానంగా ఉన్నాయని చెబుతారు, కానీ చారిత్రకంగా బసవ కాలంలో (12వ శతాబ్దం) దక్షిణ భారతదేశంలో ఇస్లాం ప్రభావం తక్కువగా ఉంది.

**వారి స్పందనలు/ప్రభావం వారి మీద:**

హిందూ సంప్రదాయాలు: బ్రాహ్మణులు, రాజులు (బిజ్జళ) వ్యతిరేకించారు. అనుభవ మంటపం ద్వారా సామాజిక సమానత్వం అమలు చేయటంతో హిందూ కుల వ్యవస్థపై దెబ్బ తగిలింది.

**వీరశైవులు :**
బసవను విశ్వగురుగా ఆరాధిస్తూ, లింగాయత మతాన్ని విస్తరించారు. కానీ కొందరు వీరశైవులు బ్రాహ్మణ కుల విభజనలు చేపట్టారు.

**ఆధునిక ప్రభావం:**
డా. అంబేద్కర్, ఇతర సంస్కర్తలు బసవ సమానత్వాన్ని ప్రేరణగా తీసుకున్నారు. కర్ణాటక, తెలంగాణలో లింగాయత మతం రాజకీయ శక్తిగా మారింది. ఈ సంస్కరణలు హిందూ మతంలోనే పరిమితమై, ఇతర మతాలను ప్రభావితం చేయకుండా, వీరశైవ భక్తిని బలోపేతం చేశాయి..



